


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 30 మే 2025 పేజీలు 8


## ఎస్టీపీలను ప్రారంభానికి

# సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన ఎండీ అశోక్ రెడ్డి
- ఈడీతో కలిసి ఎస్టీపీల సందర్శన



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఎస్టీపీల పనుల్లో వేగంపెంచి తుదిదశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఈడీ మాయాంక్ మిట్టల్తో కలిసి అంబర్పేట్, అత్తాపూర్ ఎస్టీపీలను సందర్శించారు. తొలుత అంబర్పేట్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. చిన్న చిన్న సివిల్ వర్క్స్, గార్డెనింగ్, పెయింటింగ్, అంతర్గత రోడ్ల నిర్మాణంలాంటి పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అలాగే సుందరీకరణ పనులను చేపట్టి ఎస్టీపీ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగించి నేలని చదును చేయాలని సూచించారు.అనంతరం అత్తాపూర్ ఎస్టీపీని సైతం సందర్శించారు. పనుల పురోగతిని పరిశీలించిన ఎండీ మిగిలిపోయిన పనుల్ని సాధ్యమైనంత తొందరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, సీజీఎం సుజాత, ఎస్టీపీ ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోడల్ హైస్కూల్ ఆలియాలో డైనింగ్ హాల్-ల్యాబ్-ఖాళీ స్థలం పరిశీలించిన కలెక్టర్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజ్భవన్లో అదనంగా పిల్లలకు అవకాశం కల్పించేందుకు పాఠశాలలో అదనపు తగరతి గదుల నిర్మాణాలపై ప్రతిపాదనలు పంపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజ్ భవన్ప్రభుత్వ మోడల్ ఉన్నత పాఠశాల ఆలియాలను ఆకస్మికంగా సందర్శించి,పాఠశాలలోని ల్యాబ్,డైనింగ్ హాల్,కొత్తగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. రాజ్భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు పిల్లలు ఏక్కడెక్కడనుంచి వస్తున్నారనిఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారని,పాఠశాలకు ఏమైనా ఇన్ఫ్రాస్టక్చర్ అవసరం ఉందా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్ భవన్,మోడల్ ఆలియా స్కూల్ పాఠశాలలకు ఎంతో మంచి పేరు ఉన్నందున ఈ పాఠశాలల్లో చదవాలని చాలా మంది విద్యార్థులు వస్తున్నందున,అదనంగా విద్యార్థులకు,చుట్టుప్రక్కల పాఠశాలల్లోని పిల్లలకుకూడా ఈ పాఠశాలలో తగిన ప్రవేశం కల్పించేందుకుగాను అదనపు తరగతి గదుల నిర్మాణాలపై తగిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. షఫిమియాన్,నాంపల్లిజోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,డిప్యూటీ ఐ.ఓ.ఎస్. జి.విష్ణువర్ధన్ గుప్తా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఆర్. సుజాత, కమిటీ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజులరామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో గురువారం వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృాఎద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృాఎష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు..అలాగే వివిధ కాలనీలలో, బస్తీలలో కొనసాగుతున్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృాఎద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాలనీలలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాద భరితంగా ఉన్న పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఓపెన్ జిమ్ ల నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్ నగర్, కళావతి నగర్, దేవేందర్ నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేస్ 1 కాలనీలలోని స్మశాన వాటికలను ఆధునీకరించి మోడర్న్ గ్రేవ్ యార్డ్ నిర్మించాలని సూచనలు చేశారు. మోడల్ మార్కెట్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా 100శాతం వినియోగించాలని, అవసరమైన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి ప్రజలకు



# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**మొదటి పేజి తరువాయి :**
అవసరమయ్యేలా చూడాలన్నారు. జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులలోని సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పరికచెరువులో మురుగునీరు కలవకుండా శుద్ధికరణ చర్యలు చేపట్టి చెరువును సుందరీకరించాలన్నారు.

**★డివిజన్ల భారీగా సమస్యల పరిష్కారానికి కృషి..**
128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్నా పనులను చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. 129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. 130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్ప నుంచి ఎస్.ఆర్. నాయక్ నగర్ వరకు నాలా పనులను అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మించాలన్నారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు అధికంగా ఉన్న చింతల్ మెయిన్ రోడ్ లో పాదాచారులు రోడ్డు దాటేందుకు అనుగుణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. పాపయ్య యాదవ్ నగర్ నుంచి బాలానగర్ బిబిఆర్ ఆసుపత్రి వైపుగా వెళ్ళే నాలా విస్తరణ పనులను చేపట్టే విధముగా కూకట్ పల్లి సర్కిల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలని, తద్వారా కుత్బుల్లాపూర్ లో వరద ప్రవాహం సాఫీగా సాగుతుందని సూచించారు.

**★రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైనవారికీ అందేలా చూడాలి..** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని, ఈ పథకాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన డివిజన్ వార్డు ఆఫీసులలో నిర్ణీత సమయాన్ని నిర్దేశించి అధికారులు, సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కెఎం.గౌరీష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు లక్ష్మి గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖేలోఇండియా యూత్ నేషనల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన జవాజి సాయివర్ధన్‌ను సత్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఒలింపిక్స్‌లో బంగారు పతాకం సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,జిల్లానుంచి పూర్తి సహకారం అందజేస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జవాజి సాయివర్ధన్‌కు తెలియజేశారు. మే,4వ తేదినుంచి 15వ తేదివరకు బీహార్ రాష్ట్రంలోని రాజగిరిలో నిర్వహించిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా యూత్ నేషనల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రంనుంచి ప్రాతినిధ్యం వహించిన జవాజి సాయి వర్ధన్ వెయిట్ లిఫ్టింగ్ 89 కె.జి. విభాగంలో బంగారు పతాకంను సాధించిన జవాజి సాయివర్ధన్ గురువారం జిల్లా కలెక్టర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా బంగారు పతాకంను సాధించిన జవాజి సాయి వర్ధన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయివర్ధన్ గతంలో హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన యూత్ నేషనల్ క్రీడా పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొని కాంస్య పతాకాన్ని సాధించారని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో పతాకం సాధించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తగిన మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి సుధాకర్,శిక్షకులు తండ్రి శివకుమార్,అథ్లెట్ కోచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక-సామాజీక రంగా సేవా కార్యక్రమాలకు డోలక్ కృష్ణ సేవలు ఆమోఘం-రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సాంస్కృతిక,సామాజీక సేవా రంగం కార్యక్రమాలకు ఢోలక్ కృష్ణ అందించిన సేవలు ఎంతో ఆమోఘమని,ఆయన మరణం అందరిని ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఏమ్మెల్సీ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం అన్నారు. బుధవారం జియాగూడలోని శ్రీరంగనాథ సేవా సమితి కల్చరల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత, కురుమ సంఘం నాయకులు డోలక్ కృష్ణ (73) అనారోగ్యంతో తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న మాజీ ఏమ్మెల్సీ యెగ్గే మల్లేశం,ప్రధాన కార్యదర్శి బండారి నారాయణ,కె. నర్సింహా,కె. మల్లేశం,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోయిని



దర్శన్,ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ హైదరాబాద్ రీజియన్ అధ్యక్షులు పూస నరసింహ, కాలే కృష్ణ,కాలే ఆనంద్,కాలే శ్రీనివాస్,కాలే అమర్‌నాథ్,కాలే శ్రీకాంత్,కాలే అభిలాష్, కాలే సాయికుమార్,విలాష్, రాకేష్‌ఉ పాల్గొని,డోలక్ కృష్ణ పార్థివ దేహంపై పుష్ప గుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డోలక్ కృష్ణ అంతిమ యాత్ర జియాగూడ పురవీధుల గుండా భారీ ఊరేగింపుతో బయలుదేరి,పు రాణాపూల్‌లోని హిందూ శ్మశాన వాటికలో ఆయన మృత దేహనికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా డోలక్ కృష్ణ అంతిమ యాత్రకు అడుగడుగునా ప్రత్యేకంగా వేదికలు ఏర్పాటుచేసి, ఆయన అభిమానులు,కురుమ సంఘం నాయకులు,కులస్థులు ఆయన పార్థివ దేహంపై పూలవర్షం కురిపించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనకు ఘనంగా జియాగూడబస్తీవాసులు ఘనంగా వీడ్కోలు పలికి,నివాళులు అర్పించారు.

## కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లపాటు అద్భుతంగా పురోగమించిన తెలంగాణ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను పదేండ్లపాటు అద్భుతంగా పురోగమించిందని, ప్రజల సంక్షేమం అభివృాఎద్ధి గురించి అహర్నిశలు కృాఎషి కృాఎషి చేశారని మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులు పేర్కొన్నారు. అమెరికా వర్జిన్యలో జూన్ 1 వ తారీకు డలాస్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సన్నాహక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృాఎషి చేశారని, చావు నోట్ల తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ కోసం అలుపెరుగని



కృాఎషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టి తెలంగాణ ప్రజలు సగర్వంగా తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. డలాస్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమానికి ఎన్నారై సోదరులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్ల రవి, నడిపల్లి శ్రీని, వర్జిన్య బిఆర్ఎస్ ప్రతినిధులు, వర్జిన్య బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హలో బిసి చలో బిజినేపల్లి

**మే 31న బిజినేపల్లిలో రిలే నిరహారదీక్షను విజయవంతం చేద్దాం**

బిసి జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుఉచింతకుంట శ్రీనివాస్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల31వతేదీన శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి జెఎసి, బిసి జన చైతన్య వేదిక, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరహార దీఓకు బిసి కులాల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని బిసి జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. రిలే నిరహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్, బిసిజన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివార్చక విజయ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, పూలే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పచ్చిపాల సుబ్బయ్య,, మండల్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్ యాదవ్, సదానంద్‌గౌడ్, రాజేందర్, బిసి కుల సంఘాల నాయకులు హాజరవుతున్నారని, బిసిలు పెద్ద ఎత్తున హాజరై నిరహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతకుంట శ్రీనివాస్‌యాదవ్ కోరారు.

## ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఎన్టీఆర్ అభిమాన సంఘం, తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్, విజయ్ కుమార్, కృష్ణ ఆధ్వర్యంలో సీతాఫలమండి చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ విచ్చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి స్థానికులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**-డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా.జె. వెంకటి గురువారం తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా వర్షాకాలంలో వచ్చే, సీజనల్ వ్యాధులపై ఇప్పటినుంచి ఇంటింటికివెళ్ళి సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి నోటియబుల్ సమాచారాన్ని ప్రతిరోజు పంపాలని,ఎస్.పి.హెచ్.ఓ.లు, ఎం.ఓ.లు పర్యవేక్షించాలన్నారు. వైద్యులు,సిబ్బంది అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు సత్వరమే సేవలందించాలన్నారు. గర్భవతులను సకాలంలో గుర్తించి రిజిస్ట్రేషన్‌చేసి నాణ్యమైన పరీక్షలు చేసి సలహాలు,సూచనలు,మందులు ఇవ్వాలన్నారు. హై రిస్క్ గర్భవతులను గుర్తించి, వారి కాన్పు సమయంలో వారిని డెలివరికోసం రిఫరల్ ఆసుపత్రికి పంపడానికి ఆసుపత్రిని గుర్తించి సుఖవంతమైన ప్రసవం జరిగేటట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడికి పూర్తి వ్యాధి నిరోధక టీకాలు అందేవిధంగా ప్రతి ఇంటింటికి సర్వే చేసి,వ్యాధి నిరోధక టీకాలు పూర్తిగా అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్, డా. జయమాలిని,మీడియా ఆఫీసర్ జె. రాములు,మీడియా ఆఫీసర్ ఆంజయ్య, నరసింహ,సూపర్‌వైజర్ స్టాఫ్, డాటా ఏంట్రీ ఆపరేటర్లు తదితరుబు పాల్గొన్నారు.

# ఉద్యమ తొలి రోజుల్లో జర్నలిస్టులు చేసిన సాహసం మరువలేనిది

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉద్యమ తొలి రోజుల్లో జర్నలిస్టులు చేసిన సాహసం మరువలేనిదని, గుప్పెడు మందితో ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టు ఫోరం వందలు, వేలుగా విస్తరించి, రాష్ట్ర సాధనలో అడుగడుగు నా గొప్ప పాత్రను పోషించిందని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే ) 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, బి. విజయ్ శేఖర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో, మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజె హెచ్ -143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృాఎష్ణారెడ్డి, టెంజు అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి, రమణ, సంతోష్, సంతోష్ రెడ్డి, కృాఎష్ణ పంతులు, బాన్నాద వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్, ఎర్రం పెంటయ్య, అనంతరావు, శివ, సతీష్, ఎన్. శివ కుమార్, పాండురంగం, పి. శివ కుమార్, ప్రసాద్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్



కొంపల్లి మేజర్ న్యూస్ : దాతల సహకారంతో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం అందించింది. గురువారం విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఈ.అమృాఎత తన పుట్టినరోజు సందర్భంగా హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థిని శిగ గౌతమికి ఆర్థిక సహాయం అందజేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మం. వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి తన మూడేళ్ల వయసులోనే తల్లిదండ్రులు కోల్పోయింది. దీంతో గౌతమిని తాత శిగ రాములు నాయనమ్మ వెంకటమ్మ కూలి పనులు చేస్తూ పోషించారు. గౌతమి డాక్టర్ కావాలనే లక్ష్యంతో నీట్ లో 507 మార్కులు సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించింది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వైద్య విద్యార్థినికి విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఈ.అమృాఎత రూ. 15000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని దాత ఈ.అమృాఎతకు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఈ.వై.ఎస్. సంజీవరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్, కరీంనగర్, అసిస్టెంట్ ఇంజనీర్లు మౌనిక, నాగార్జున, శివాని మరియు గురువయ్య, అశోక్, మల్లమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ జోనల్ సైబర్ సెల్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గురువారం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ జోనల్ సైబర్ సెల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సెల్స్‌ల ప్రధాన లక్ష్యాల గురించి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ వెల్లడించారు. వివిధ పోలీస్ స్టేషన్లకు సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులను సరియైన సమయంలో నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం,నూతన టెక్నాలజీ సహాయంతో నేరాల గుర్తింపు శాతం పెంచి, పరిష్కారాలను వెంరుగుపరచడంబాధితులకు నష్టపరిహారంతిరిగి అందే అవకాశాన్ని పెంచడం,నేరస్తులకు శిక్ష పడే శాతాన్ని పెంచేందుకు ఎంతో వీలుకలుగుతుందని ఆయన చెప్పారు. న్యాయ స్థానాలు,బ్యాంకుల తోసమ న్వయాన్ని బలోపేతం చేయడం,సైబర్ మోసాల నివారణకోసం ప్రజల్లో అవగాహన కల్పించడం,జోన్ స్థాయిలోనే ఫిర్యాదులను పరిష్కారం చేసేందుకు ఈ సెల్స్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. సాధారణ ఫిర్యాదుల ప్రాసెసింగ్‌కోసం కేంద్రీకృత శాఖలపై ఆధారాన్ని తగ్గించడం,పెండింగ్ కేసులును తగ్గించి,పని సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు.


# శివం హిల్స్ కాలనీలో నూతన చికెన్ సెంటర్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివం హిల్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ చికెన్ సెంటర్ ను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి యజమాని రవి గౌడ్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చరిత్రాత్మకం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ నెల 31 వ తేదీన హైదరాబాద్ జలవిహార్ లో జరగబోయే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 25 వసంతాల సంబురాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# అక్రమ మద్యం బాటిళ్ల పట్టివేత

కొంపల్లి, మేజర్ న్యూస్ః నిబంధనలకు విరుద్ధంగా ఓ కిరాణా షాప్లో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం పేట్ బషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండి మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి వెన్నెలగడ్డ కాలనీలో ఒక కిరాణా షాప్ నిర్వహిస్తున్నాడు. కిరాణా షావులో ప్రభుత్వ నిభందనలు ఉల్లఘించి ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు గురువారం ఉదయం పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 23 బీర్ బాటిళ్లు, 33 క్వాటర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకుని అనుమతులు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్న మధుసూదన్ గౌడ్ను పోలీసులు అదుపులోకి విచారిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR:: R.R.DISTRICT :: AT : HAYATHNAGAR

O.S.No. 379 of 2025

Between:
Jampala Veena and Others … Plaintiffs
And
1. The Tahasildhar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All Concerned. … Defendants
To
All concerned

NOTICE

Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Jampala Srinivas, who died intestate on 05/10/2012 in respect of the suit schedule property i.e All that piece and parcel of Land bearing Plot No.4, in Sy.No.368 and 368/PI/KI admeasuring 241 sq.yards or 201.50 Sq.Mtrs, situated at Turkayamjal Village, Abdullapurmet Mandal (Previously Hayathnagar Mandal), Ranga Reddy District, Under Turkayamjal Muncipality, through Gift Settlement Deed vide Document No.2834/2011 dt.09/08/2011, Registered at Vanasthalipuram SRO and bounded by NORTH : Plot No.5, SOUTH : Plot No.3,EAST :30' wide Road WEST: Neighbors Land and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 12/06/2025 at 10.30 AM, either in person or through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //
A. RACHIREDDY, B. SRIKANTH
Advocate s
H.no.5-73/AP/8/A/1, Apple avenue Colony, Injapur, Turkayamjal,R.R Dist,
Mobile No. 9848062131 6301418169

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV MM RR DIST, AT HAYATHNAGAR

O.S.NO. 373 OF 2025

BETWEEN:
1. Telkapally Anjaneya Sarma S/o. Telkapally Laxmi Narayan Sarma Aged about 70 years, 0cc: Business,R/o. H. No. 3-75, Mallikarjuna Colony, Near Shishu Mandir School, Farooq nagar,Shadnagar, RR District - 509216 2. Smt J. Bharathamma W/o. J. Balaji Rao, Aged about 64 years, 0cc: Housewife, R/o. H. No. 11-15-241/1, JB Colony, Doctors colony, Saroor nagar, Hyderabad - 500035 3. Smt. Ramadugu Gayathri W/o. Ramadugu Chandrashekhar Sharma, Aged about 58 years, 0cc: House wife, R/o. H. No. 1-912, VTC Chinna Madharam Kangal, Nalgonda - 508247 4. Telkapally Vidyashanker S/o. T Narasimhaiah Aged about 57 years, 0cc: Lecturer R/o. H. No. 11-15-241/1, JB Colony, Doctors colony, Saroornagar, Hyderabad - 500035 5. Telkapally Ramakrishna S/o. T Narasimaiah Aged about 52 years, 0cc: Lecturer,R/o. H. No. 2-3-707/A/1, Maruthi Nagar, Amberpet, Hyderabad - 500013. 6. Telkapally Sreedevi W/o. Late Telkapally Satyanarayana Aged about 46 years, 0cc: Pvt. Employee, 7. Telkapally Keerthi Sharma D/o. Late Telkapally Satyanarayana Aged about 24 years, 0cc: Student, 8. Telkapally Sana Sri D/o. Late Telkapally Satyanarayana Aged about 23 years, Occ:Student,
Plaintiffs.no. 6 to 8 are RIO Plot. No. 29 5-6-589/6, SKD Nagar, BN Reddy Nagar, Vanasthalipuram, R. R. Dist - 500070 ...PLAINTIFFS
AND
1. All concerned
2. Modepu Satish Goud S/o. Late M. Ramulu Goud, Aged about 37 years, 0cc: Business, R/o. H. No. 5-1-24, Opp Hanuman Statue, Sahebnagar, R. R. Dist - 500070 ...DEFENDANTS
To
All Concerned

The general public hereby take notice that the above 0.S is filed by the Plaintiffs to declare them as legal heirs of Late Telkapally Laxmi Narayana who died intestate on dt: 03-06-2006, to inherit the suit schedule property .i.e., All that part and parcel of the land bearing Plot No. 14 Middle Part in Sy Nos. 154, 188 and 189, admeasuring 70 Sq. yards or 58.52 Sq. mtrs., situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, R. R. Dist, and bounded by; NORTH:Plot No. 14 North Part, SOUTH:Plot.No.14 South Part, EAST:Neighbours Land,WEST:30' Wide Road .Whoever having any objection or claim over the said property may appear before the above Honourable court on 16-06-2025 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided according to law, treated that no objections received

// By Order of the Court//
G. RAVI KUMAR, Advocate
# C-696, SURYA NILAYAM
VANASTHALIPURAM, Hyderabad-70
Counsel for Plaintiff

# వృత్తి జీవితం సంతృప్తికరం

- డాక్టర్ అయిన తండ్రి తనకు ప్రేరణ
- సవాళ్లను బాధ్యతగా స్వీకరించాను
- ఎన్నో అవార్డులు, పదోన్నతులు
- తనతోటి వైద్యులు, ఇతర ఉద్యోగుల సహకారంతో సాధించాను
- డాక్టరుగా సంతృప్తికరమైన సేవలు అందించాను
- ఘన చరిత్ర ఉన్న హాస్పిటల్ కింగ్ కోఠి
- సూపరింటెండెంట్ డాక్టర్ గుండమ రాజు రాజేంద్రనాథ్





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చిరునవ్వునే తన స్టెతస్కోప్ గా ధరించి ఓర్పు, నేర్పు, సహనం, స్నేహభావంతో తన విధులను విజయవంతంగా నిర్వహించారు డాక్టర్ గుండమ రాజు రాజేంద్రనాథ్ (61). తను ఈనెల 31న రిటైర్డ్ అవుతున్న సందర్భంలో తన మనసులోని భావాలను, అనుభవాలను చమర్చిన కళ్ళతో.. తడి ఆరుతున్న గొంతుతో సూర్య ప్రతినిధితో పంచుకున్నారు.... డాక్టరు వృాఎత్తి సవాళ్లతో కూడినదే అయినా ఇష్టపడిన వృాఎత్తి కావడం తో చిరునవ్వుతో తన బాధ్యతలు నెరవేర్చా ను. వైద్యు నారాయణో హరి అన్నారు పెద్దలు.. అందుకే తన తండ్రి శ్రీరాములు గారి బాటలో డాక్టరు అయ్యేందుకు ఇష్టంతో కష్టపడ్డాను. ఉమ్మడి నల్లగొండ జిల్లా, నకిరేకల్ మండలం , నోముల మా స్వగ్రామం. 1992 లో విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తయిన అనంతరం 1998లో ప్రభుత్వ సర్వీసులో జాయిన్ అయ్యాను. నకిరేకల్ మండలం, ఓగోడు గ్రామంలో మెడికల్ ఆఫీసర్ గా ప్రైమరీ హెల్త్ సెంటర్ లో తన వృాఎత్తి జీవితాన్ని ప్రారంభించాను. అనంతరం 2005లో వైద్య విధాన పరిషత్తు కు వచ్చి నాంపల్లి ఏరియా హాస్పిటల్ లో 2010 వరకు తన సేవలను అందించాను. 2011 నుంచి 2017 వరకు కొండాపూర్ ఏరియా హాస్పిటల్ ఐ స్పెషలిస్టుగా పనిచేసే 2018, జనవరి నెలలో కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా ప్రమోషన్ మీద వచ్చాను. అనంతరం 2020 మార్చి నుంచి నవంబర్ వరకు ఎనిమిది నెలలు ఇన్చార్జి ఆర్ ఎమ్



ఓ సేవలందించాను. 2020 డిసెంబర్ నుంచి సూపరిండెంట్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఘన కీర్తి గలిగిన ఆసుపత్రిని రాష్ట్రంలో అన్ని సేవల్లో ఘనపాటిగా తీర్చిదిద్దాను. 2020 లో సంభవించిన కోవిడ్ విపత్తును తన తోటి డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందితో కలిసి సమర్ధవంతంగా ఎదుర్కొని ఆసుపత్రికి ఖ్యాతిని మరింతగా పెంచాము. తాను సర్వీసులో ఉండగానే ఆసుపత్రిలో అందించే సేవలు, ఆసుపత్రి క్వాలిటీ విషయంలో జాతీయస్థాయిలో ఎన్క్వాస్ ఎన్నికై తన స్థానాన్ని జాతీయస్థాయిలో చాటిన మేటి ఆసుపత్రిగా నిలిచింది. కాయకల్ప వారి పరిశీలనలో ఆసుపత్రికి, రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రుల్లో కెల్లా మొదటి స్థానం లభించడం మా స్టాఫ్ నిబద్ధతతో చేసిన సేవలకు గుర్తింపుగా భావి స్తున్నా. అంతేకాకుండా మెటర్నటీ సేవల్లో సైతం ఆస్పత్రికి లక్ష్య అవార్డు దక్కింది అన్నారు. తన సేవలకు గుర్తింపుగా ఆనాటి ప్రభుత్వం 2021లో అప్రిసియేషన్ అవార్డు, ఆరోగ్య మంత్రి చేతుల మీదుగా అందుకున్నాను. ఇదే అవార్డును నాటి గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతులు మీదుగా అందుకొని. 2024 లో డాక్టర్స్ డే సందర్భంగా నాటి గవర్నర్ రాధాకృా ఎష్ణన్ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డును సైతం అందుకున్నాను. సూపరిండెంట్ గా తన విధి నిర్వహణతో ఆసుపత్రి సేవలను మరింత అభివృా ఎద్ధి పరిచి ప్రజల చెంతకు చేర్చానని భావిస్తున్నా. తన సర్వీసులో ఆసుపత్రిలో ఉన్న లిఫ్టు పనిచేయక రోగులు అవస్థలు పడుతుంటే ఉన్నతాధికారులతో మాట్లాడి లిఫ్ట్ ను వునర్ నిర్మించడం, ప్రత్యేక బ్లడ్ బ్యాంక్ విభాగం స్థాపన వంటి ఘనతలను ఆసుపత్రి మణి కిరీటంలో చేర్చాను. తన నాలుగు సంవత్సరాల ఐదు నెలల సర్వీసును ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశాను. ప్రతినిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతున్న , అన్నింటిని తమ ఉన్నతాధికారుల సహకారంతో ఓర్పుతో, నేర్పుతో స్వీకరిస్తూ ముందుకు పోయాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఇదే వృాఎత్తిని చేపట్టి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నా. తన విధి నిర్వహణలో అడుగడుగునా తనకు సహకరించిన ప్రతి ఒక్క అధికారి, సహచర వైద్యులు, నర్సులు, ఇతర చిన్న ఉద్యోగులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలువుకుంటున్నా... అంటూ తన మాటలకు ముగింపు పలికారు.

## గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో 92 సి.సి.కెమెరాలకు శ్రీకారంచుట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో గురువారం ఉదయం 11.00 గంటలకు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అధ్యక్షతన రూ.17.5లక్షల వ్యయంతో 92 సి.సి. కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్, ట్రాఫిక్ ఏ.సి.పి.ధనలక్ష్మి వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఎల్.శ్రీనివాస్, కార్యదర్శి,సిబ్బంది పాల్గొని,నూ తనంగా ఏర్పాటు చేసిన సి.సి.కెమె రాలను ప్రారంభించారు. అనంతరం కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు ఏల్లప్పుడు మంచి జరిగేలా చేయడంకోసమే సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిల్లవల్ల మార్కెట్ యార్డులో జరిగే అక్రమాలను, దొంగతనాలను పూర్తిగా అరికట్టేందుకు ఎంతో వీలుకలు గుతుందన్నారు. తమ మార్కెట్ కమిటీ పాలకవర్గం,ప్రభుత్వం ఏల్లప్పుడు రైతుల, వినియోగదారుల శ్రేయస్సుకోసం అన్ని విధా లుగా ముందుంటుందన్నారు.

## 'సుస్వర' సినీసంగీతం..!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సుస్వర సుగుణ కళాభారతి, డా.రవిమన్యు ఆర్ట్స్ స్వచ్ఛంధ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు102వ జయంతిని పురస్కరించుకుని త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది.పావని వినయ్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం జరిగింది.డా.డి.స్వామిరెడ్డి,నాగేందర్,దోనేటి సత్యం,వేణుగోపాలస్వామి,డా.కే.రంగనాథ్,రమణారెడ్డిఅతిథులుగా పాల్గొన్నారు.యల్.ప్రన్విక,జి.లోహిత,సుచిత్ర, చిన్మయి,యద్విత,నివేదితల నాట్యం అలరించింది .రామలక్ష్మి,రమాదేవి,నిషిజరమణి,వేణుమాస్టర్,లక్ష్మీరత్నం సౌమిత్ర పాటలను ఆలపించారు.

## 'గోకులం...'పాటలు...!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గోకులం సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో బృందావనం సుబ్రహ్మణ్యం సమర్పణలో త్యాగరాయగానసభలో పాటల విభావరి జరిగింది.ఎన్టీఆర్-సూపర్‌స్టార్ క్రిష్ణల జయంతుల సందర్భంగా ఈ సినీసంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు**వంశీ ఆధ్వర్యంలో...!**

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవంశీ ఇంటర్నేషినల్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు.ప్రత్యేక సంగీత విభావరి నిర్వహించారు.సీహెచ్ ఆదినారాయణ, రవీందర్,శర్మ, లలితారావు,శ్రీమయి ఓరుగంటి తదితరులు పాటలు ఆలపించారు.

## రక్తదానం చేద్దాం - ప్రాణదాతలుగా నిలుద్దాం

### మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ అన్నారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాత మెండే వేణుకు చేపూరి రాజు చేతుల మీదుగా తెలంగాణ స్టేట్ గవర్నర్ నుండి వచ్చిన సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ అభినందనలు తెలియజేస్తు యువత స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని, ర క్తదానం చేసి ప్రాణదాతులుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త చేపూరి శంకర్, పి. కిరణ్, మెండె అభినవ్ యోగిత తదితరులు పాల్గొన్నారు.

## వుమెన్స్ థీమ్ పార్క్ పనులను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్, ఎన్జీఓస్‌కాలనీ లో కోటి 99 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్న వుమెన్స్ థీమ్ పార్క్ పనులను అధికారులతో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. పార్క్ అభివృద్ధి పనులను వీలైనంత త్వరలో పూర్తి చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, జైపాల్‌రెడ్డి, పవన్‌రెడ్డి, సురేష్‌కుమార్, ఇంజనీరింగ్ ఏఇ రాజ్‌కుమార్, జలమండలి మేనేజర్ భవ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్ ర్యాలీ, సభకు, తరలిన కాంగ్రెస్ శ్రేణులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జైహింద్ ర్యాలీ, బాచుపల్లి రోడ్డులో జరిగిన బహిరంగ సభకు మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని గౌతంనగర్ డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులు వాహనాల ర్యాలీగా తరలి వెళ్లారు. ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాద వ్, సీనియర్ నేత బి.మోహన్ రాజ, గౌతం నగర్ డివిజన్ అధ్యక్షుడు వాయినాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు జై కాంగ్రెస్, జై సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. మీర్జాలగూడ చిన్మయ మార్గ్ లో స్వాతంత్ర సమరయోధుడు పెంట య్య యాదవ్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. గౌతంనగర్, మల్కాజిగిరి చౌరస్తా మీదుగా వాహనాలతో ఉత్సాహంగా విఎ న్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజ నీరింగ్ కాలేజీ నుండి కేజిఆర్ కన్వెన్షన్ జరగబోయే జైహింద్ ర్యాలీ కోలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో ఏర్పా టు చేసిన భారీ సభ కు ర్యాలీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బికె శ్రీను, జంగా ల శ్రీరామ్ యాదవ్, రాందాస్ సంతోష్ ముది రాజ్, ఇస్తారి, ఫరీద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , దేవాదాయ మంత్రి కొండ సురేఖ ల చిత్రపటాలకు అర్చక జేఏసీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. గురువారం అర్చక జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలకు ప్రతిగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అర్చక ఉద్యోగులకు ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, పదవీ విరమణ పొందే అర్చకులకు ఎనిమిది లక్షల గ్రాట్యూటీ అలాగే పదవీ విరమణ అనంతరం రూ. 10 నుంచి 20వేల వరకు నెలవారి పెన్షన్ మంజూరు నిర్ణయాలు చారిత్రాత్మక నిర్ణయం అని వారు అభివర్ణించారు. తమ తీర్మానాలకు సహకరించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్య దేవాదాయ కమిషనర్ వెంకటరావు ల చిత్రపటాలకు సైతం ఈ సందర్భంగా పాలతో అభిషేకము జరిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలజైహింద్ ర్యాలీ, సభకు, తరలిన కాంగ్రెస్ శ్రేణులు..

# హైదరాబాద్‌లో వేడితో మహిళలకు యూటీఐ సమస్యలు


• ఏఐఎన్యూ వైద్యురాలు డాక్టర్ సారికా పాండ్యా, • సీజన్ల వారీగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

హైదరాబాద్,మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటడంతో.. మహిళల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు (యూటీఐ) పెరుగుతున్నాయి. బయట విపరీతమైన వేడి, డీహైడ్రేషన్, జీవనశైలి అలవాట్ల నేపథ్యంలో ఇలాంటి ఇన్ఫెక్షన్లు తరచు సంభవిస్తున్నవారు ఆరోగ్యాన్ని ఆయా సీజన్లలో జాగ్రత్తగా చూసుకోవాలని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) కు చెందిన మహిళా యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యా తెలిపారు. ఈ వేసవి కాలంలో మహిళల్లో యూటీఐ కేసులు బాగా ఎక్కువవుతున్నాయి. ఈ సీజన్లో మా ఆస్పత్రికి వస్తున్న ప్రతి 10 మంది మహిళల్లో ముగ్గురికి యూటీఐ బారిన పడుతున్నవారే. ఇదే సంవత్సరం మిగిలిన సీజన్ల తో పోలిస్తే ఇది ఎక్కువగానే ఉందని డాక్టర్ సారిక చెప్పారు. వేసవితో సంబంధమేంటి.. శారీరకంగా చూసినప్పుడు మహిళలకు మూత్రనాళం చిన్నగా ఉండడంతో వారికి యూటీఐ వచ్చే అవకాశం ఎక్కువ. అయితే వేసవిలో ముప్పు కారకాలు మరింత అధికంగా ఉంటాయి. డీహైడ్రేషన్ ప్రధాన కారణం. మహిళలకు చెమటలు ఎక్కువగా పడుతుంటాయి, అదే సమయంలో తగినంత నీళ్లు తాగరు. దానివల్ల మూత్రం బాగా చిక్కగా అవుతుంది.ఇది ఒకరకమైన తేమ వాతావరణాన్ని సృాఎష్టించి,బ్యాక్టీరియా పెరిగేందుకు కారణమవు తుంది. ఈతకొలనులో ఎక్కువసేపు తడి దుస్తులతో ఉండడం,బాగా బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం, ప్రయాణాలు లేదా బయటకు వెళ్లినప్పుడు మూత్రం వచ్చినా ఎక్కువసేపు ఆవుకోవడం వల్ల యూటీఐ లాంటి ఇన్ఫెక్షన్లు పెరుగుతాయని డాక్టర్ పాండ్యా వివరించారు. గమనించాల్సిన లక్షణాలు: యూటీఐ లక్షణాలలో ముఖ్యంగా మూత్రవిసర్జన సమయంలో మంటవుట్టడం,తరచు మూత్రానికి వెళ్లాలనిపిం చడం, మూత్రం దుర్వాసన రావడం, పొత్తికడువు లో



అసౌకర్యం, నీరసం లాంటివి ఉంటాయి. ఈ లక్షణాలు ఏమైనా ఒక రోజుకంటే ఎక్కువ ఉంటే సొంత మందులు వాడకుండా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లాలి. ముందస్తు లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా మధుమేహ బాధితులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మరింత జాగ్రత్తపడాలి అని ఆమె చెప్పారు. వేసవిలో జీవనశైలి సమస్యలు: వేసవికాలంలో కొన్నిరకాల ప్రవర్తనల వల్ల యూటీఐ ముప్పు పెరుగుతందని డాక్టర్ సారికా పాండ్యా అన్నారు. ప్రధానంగా..ఈతదుస్తుల్లో ఎక్కువసేవు ఉండిపోతే బ్యాక్టీరియా పెరుగుతంది. బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే ముఖ్యంగా లోపలి భాగాల్లోవేడి, చెమట ఎక్కువవుతాయి. మహిళలు బయట ఉండే మరుగుదొడ్లు ఉపయోగించరు. మూత్రాన్నిఎక్కువసేవు ఆవుకోవడం ప్రమాదకరమైన అలవాటు. కాటన్ లోదుస్తులు ధరించడం, తరచు మూత్రానికి వెళ్లడం, ముఖ్యంగా లైంగిక చర్య తర్వాత, అలాగే ఎక్కువసేవు బయట ఉన్న తర్వాత వెళ్లడం అవసరం అని వివరించారు. నీళ్లు తాగడం, పరిశుభ్రత,ఆహారం యూటీఐని నివారించడానికి సులభమైన మార్గం.. నీళ్లు తాగడమేనని డాక్టర్ పాండ్యా చెప్పారు. తాగగలిగినన్ని ద్రవాలు తాగండి. దానివల్ల మూత్రం రంగు సాధారణంగా ఉంటుంది. తీపి పానీయాలు, కెఫిన్ వాడకూడదు. అవి తాగితే బాగున్నట్లు అనిపిస్తుంది గానీ, బ్లాడర్ను అవి ఇరిటేట్ చేస్తాయి. ఆహారంలో కూడా యూటీఐని నియంత్రించేవి తీసుకోవాలి. క్రాన్బెర్రీ జ్యూస్ లేదా టాబ్లెట్ల వల్ల బ్లాడర్ గోడలకు బ్యాక్టీరియా అతుక్కోకుండా ఉంటుంది. అవి రాకుండా అవుతాయి. ఒకసారి లక్షణాలు మొదలయ్యాక వాటిమీద ఆధారపడకూడదు అన్నారు. చికిత్స, దీర్ఘకాల నిర్వహణ: తరచు ఇన్ఫెక్షన్లు వచ్చే మహిళలకు తక్కువ మోతాదులో యాంటీబయాటిక్స్, మెనోపాజ్ దశ దాటిన మహిళలకు వెజైనల్ ఈస్ట్రోజన్ ఇస్తామని, అలాగే.. తగిన సమయానికి మూత్రవిసర్జన చేయడం చాలా ముఖ్యమని డాక్టర్ సారిక తెలిపారు. కొందరికి లైంగిక చర్య తర్వాత యాంటీబయాటిక్స్ వేసుకోవడం, లేదా సొంత మందులతో కొంత ఉపశమనం ఉండచ్చు. కానీ వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలి. యాంటీబయాటిక్స్తో తగ్గించడం కంటే దీర్ఘకాలం పాటు రాకుండా చూసుకోవడం, శరీర లక్షణాలు గమనించడం ముఖ్యం అని ఆమె సూచించారు. అవగాహన ముఖ్యం: యూటీఐల విషయంలో చాలామందిక అవగాహన ఉండట్లేదని, పైగా అపోహలు ఉంటున్నాయని డాక్టర్ సారికా పాండ్యా తెలిపారు. హైదరాబాద్లో చాలామంది మహిళలు లైంగికచర్య వల్లే యూటీఐ వస్తుందనుకుంటున్నారు. ఇంటి చిట్కాలతో దాన్ని కడిగేయొచ్చని కూడా భావిస్తున్నారు. మరికొందరు దానిగురించి బయటకు మాట్లాడేందుకు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలు, క్లినిక్ల లాంటిచోట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్యం. మనం పోషకాహారం గురించి, రుతుక్రమ శుభ్రత గురించి మాట్లాడినట్లే యూరినరీ ఆరోగ్యం గురించి చర్చను కూడా సాధారణం చేయాలని చెప్పారు.

## 4న ఆరాధన పద్య నాటకోత్సవాలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఆరాధన కల్చరల్ అసోసియేషన్ పద్యనాటకోత్సవాలు జూన్4 న సా. 5గం.లకు త్యాగ రాయగానసభలో నిర్వహిం చను న్నారు .జి.వెంకటరెడ్డి,డా.ఓలేటి పార్వతీ శం,క ళావీఎస్ జనార్ధనమూర్తి, వి.వెం కట్రావు,లంకలక్ష్మీనారాయణ ,నిర్మల ప్రభాకర్-అతిథు లుగా పాల్గొ ంటారు. దుర్యోధనుని మయసభ-శయన దృశ్యం లను ప్రదర్శించనున్నారు. ఈమేరకు ఆరాధన వ్యవస్థాపకులు లోకం కృష్ణ య్య, రమణాచారి(ఓయూ)లు ఈమేరకు ఓ పత్రికాప్రకనలో తెలిపారు. చాగంటి ాయిలక్ష్మి,ఎన్.రామారావు,భాగిశాస్త్రి-పద్యనాటకాల్లో అభినయంచనున్నారు. డా.నామాచంద్రబాబు నాయుడు(సంగీతం). పరమేశ్వర్(మేకప్)లు పాల్గొంటున్నారు.

## కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ డైరెక్టర్‌గా పూల నాగరాజు నియామకం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా విశ్వవిద్యా లయ సమాజ శాస్త్ర పరిశోధక విద్యార్థి, దివ్యాంగుల హక్కుల నేత, సీనియర్ జర్నలిస్టు పూల నాగరాజును తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదా య శాఖ పరిధిలో ఉన్న కర్మన్ ఘాట్ ధ్యానాం జనేయ ఆలయ ధర్మకర్తగా ప్రభుత్వం నియమించింది. ఆలయ ధర్మకర్తగా అవకాశం రావడం హర్షనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదవ తరగతి పరీక్షలో గుడిమల్కాపూర్‌లోని న్యూ ఈడెన్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ చౌరస్తా శివ్‌బాగ్‌లోగల ప్రముఖ విద్యా సంస్థ న్యూ ఈడెన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ప్రభంజనం సృష్టించారు. తమ పాఠశాలనుంచి108 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 20 మంది విద్యర్థులు ఇందులో ఏకంగా 500కుపైగా మార్కులు సాధించి సరికొత్త రికార్డును సృష్టించారని పాఠశాల డైరెక్టర్లు బి. గాలయ్య,ఏ.శశిపాల్‌రెడ్డి,పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జీ కె. సుజాతలు తెలిపారు. ఈసారి జరిగిన పరీక్షలో తమ పాఠశాలకు చెందిన పి. గీతాంజలి(574),జె.మనశ్వినీ(568),బి.వెంకట్ శ్రవణ్ (562) విద్యార్థులు తమ స్కూల్ టాపర్‌గా నిలిచి,అత్యధిక మార్కులు సాధించి సరికొత్త రికార్డును సృష్టించారని వారు తెలిపారు. ఈ పరీక్షలో తమ పాఠశాలనుంచి ఆర్. గాయత్రి (547),ఆకాంక్ష చందన్ (540),డి.లోహిత (539),జి.వంశీకృష్ణ (537),ఎం.చంద్రిక (535),టి. ఉమాదేవి(534),ఎం. అశ్మిత(533),ఎం. హరిణిరెడ్డి (532),ఎం.ఈస్టర్ రాణి (526),ఎల్.భవ్యశ్రీ (523),బి.లహరిక (518),అఖిల్ ఘూజీ(518),ఎన్.హర్షిత (512),పి.సిద్ధు (508),ఎం.నందిని (504),పి.హర్షిణి (503),పి.కుసుమ (500)లు అత్యధిక మార్కులు సాధించి తమ పాఠశాలకే ఎంతో గర్వకారణంగా నిలిచారని వారు తెలిపారు. తమ పాఠశాల యాజమాన్యం,టీచర్ల బృందం,విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయ సహకారంతోనే ఈసారి తమ పాఠశాలనుంచి అత్యధికంగా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పరీక్ష ఫలితాల్లో సరికొత్త రికార్డును సృష్టించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# జూన్ 9న జన సమితి ప్లీనరీ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశాలను జూన్ 9 న నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసయ్యమాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశాన్ని గోషా మహల్ నియోజకవర్గంలో జూన్ 9 న నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్థానిక సమస్యలపై సమీక్ష చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ, వృాఎద్ధులకు పెన్షన్ వంటి సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వం దృాఎష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రేటర్ పరిధిలో జన సమితిని బలోపేతం చేయడానికి భవిష్యత్తు కర్తవ్యాన్ని రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. ఈ ప్లీనరీ సమావేశాలకు ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్జల్, లీగల్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఇస్మాయిల్, నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, ఎం లక్ష్మణ్, కోశాధికారి బి సురేష్ కుమార్, కోఆర్డినేటర్ నాయకోటి రవికాంత్, సీనియర్ నాయకులు జహురుద్దీన్, హనుమంతు గౌడ్, సుధాకర్, ఎండి పటేల్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# వంటి రుచికి ఆరోగ్య కవచం వరి ఊక నూనెకు నిపుణుల మద్దతు


ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ వంటకాల్లో వంట నూనె ఒక ప్రధాన పాత్ర పోషించగా, ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహనతో గృాఎహిణులు, పోషక నిపుణులు వరి ఊక నూనె వైపు మొగ్గుచూపుతున్నారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన జాతీయ వరి ఊక నూనె సదస్సు2023లో వైద్యులు, పోషకాహార నిపుణులు, పరిశోధకులు వరి ఊక నూనెను ఉత్తమమైన ఆరోగ్యకరమైన వంట నూనెగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఏఐజీ దవాఖాన చైర్మన్, పేరుప్రఖ్యాతి గాంచిన అంతర్గతవైద్య నిపుణుడు డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, యూరోపియన్ జయపత్రంగా చెప్పుకునే ఒలివ్ నూనెకు పోటీగా నిలిచే గుణాలను వరి ఊక నూనె కలిగి ఉంది. మేము నిర్వహించిన అధ్యయనంలో, ఈ నూనెతో వండిన ఆహారం తినే వారి మలాశయ జీవాణుల నిర్మాణం ఆరోగ్యంగా మారింది. ఇది శరీర రోగనిరోధకశక్తిని బలోపేతం చేస్తుంది అన్నారు. పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి శర్మ మాట్లాడుతూ, వరి ఊక నూనెలో రెండు విధాల అసంయుక్త కొవ్వులు సమంగా ఉంటాయి. ఇది సహజ రక్షకగుణాలున్న ఒరైజనాల్, టోకోఫెరోలు, టోకోట్రియానోలు వంటి పదార్థాలతో పుష్కలంగా ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ను నిలువుతాయి. దీనికి ఉన్న అధిక పొగబట్టే ఉష్ణోగ్రత కారణంగా, భారతీయ వంటకాలలో దీనిని నమ్మకంగా వాడవచ్చు అని వివరించారు. అంతేకాకుండా, నేచర్ ఆరోగ్య పరిష్కార సంస్థ స్థాపకురాలు డాక్టర్ షెరిల్ సాలిస్ మాట్లాడుతూ, వరి ఊక నూనె భారతదేశంలో తయారవుతుంది. ఇది మన వంటకాల రుచికి అనుకూలంగా ఉంటుంది. పోషణ సంస్థలు, డాక్టర్లు దీన్ని ప్రోత్సహిస్తున్నారు. మధుమేహం, గుండెసంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది అని అన్నారు. పోషకాహార పరిశోధకుడు డాక్టర్ మతీన్ అస్రార్ మాట్లాడుతూ, వంట నూనెలు శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలను, కొవ్వులో కరిగే విటమిన్లు



అందిస్తాయి. ఇవి మెదడు ఆరో గ్యానికి, శరీర కణాల పనితీరుకు తోడ్పడతాయి. వరి ఊక నూనెలో ఉండే ఖచ్చితమైన కొవ్వు మిశ్రమం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అ న్నారు. ఇటు గృాఎహిణి నదియా మాట్లాడుతూ, వంటలో ఫ్రీడమ్ వరి ఊక నూనె వాడటం వలన మా వంటకాల్లో రుచి, ఆరోగ్యం రెండూ పెరిగాయి. ఇది వేయించిన పదార్థాలకు పొడవుగా, తేలికగా ఉండే ఆకృాఎతి ఇస్తుంది. మేము ఆరోగ్యాన్ని దెబ్బతీయకుండా రుచికరమైన ఆహారాన్ని పొందగలుగుతున్నాము అని అన్నారు. ఫ్రీడమ్ సంస్థ అమ్మకాలు, ప్రచార విభాగం ఉపాధ్యక్షుడు పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, వారి నూనె కేవలం వంటకాలకు మాత్రమే కాకుండా ఆరోగ్య పరిరక్షణకు మిత్రుడిగా నిలుస్తోంది. 10,000 కంటే ఎక్కువ భాగాల్లో ఒరైజనాల్, టోకోఫెరోలు వంటి సహజ యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో ఇది చెడు కొలెస్ట్రాల్ను తగ్గించడంలో సహాయపడుతుంది. సమతుల్య ఆహారం, వ్యాయామం, విశ్రాంతి, నిద్ర వంటి జీవనశైలికి తోడుగా సరైన వంట నూనె కూడా అవసరం అని తెలిపారు. చివరిగా చెప్పాలంటే, రుచి, వాసనలో రాజీ పడకుండా ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకునే వారి కోసం వరి ఊక నూనె ఒక సురక్షితమైన, సమతుల్యమైన, విశ్వసనీయమైన వంట నూనెగా నిలుస్తున్నది.

# ఆరోగ్యకరమైన పళ్లకు పునాది చిగుళ్లే

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పళ్ల ఆరోగ్యం గురించి మాట్లాడేటప్పుడు మెరిసే తెల్లని దంతాలపైనే ఎక్కువ మంది దృాఎష్టి ఉంటుంది. కానీ వాటిని స్థిరంగా ఉంచే పునాదులైన చిగుళ్లు తరచూ నిర్లక్ష్యానికి గురవుతుండడం ఆందోళనకరం. గమ్ హెల్త్ డే సంద ర్భంగా హిమాలయ వెల్నెస్ సంస్థకు చెందిన పరిశోధకుడు దీపక్ షా చిగుళ్ల ఆరోగ్య ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిగుళ్ళు కేవలం పళ్ల చుట్టూ ఉండే గులాబీ రంగు కణజాలం కావు. ఇవి పళ్ల మూలాలను కాపాడుతూ, బ్యాక్టీరియా మరియు ఆహారకణాలు లోతైన ప్రాంతాల్లోకి చొచ్చుకుపోకుండా నిరోధించే కీలకమైన అడ్డుగోడలా పనిచేస్తాయి. ఆరోగ్యవంతమైన చిగుళ్లు దంతాలను బిగుగా పట్టుకునే నిర్మాణంగా ఉంటాయి. అయినప్పటికీ, చాలా మంది దంతాలను బ్రష్ చేసేటప్పుడు రక్తస్రవం, వావు, దుర్గంధం వంటి లక్షణాలు కనిపించిన తరువాతే వాటిని గమనిస్తారు. ఇవి జింజివైటిస్ లేదా పీరియోడొం టైటిస్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రారంభ సంకేతాలుగా ఉంటాయి. చిగుళ్ల ఆరోగ్యం కేవలం నోటి సమస్యగా మాత్రమే కాకుండా, శరీరమంతటా ప్రభావాన్ని చూపే అంశంగా పరిశోధనలు నిరూపిస్తున్నాయి. చిగుళ్లలో వావు లేదా సంక్రమణ వల్ల గుండెజబ్బులు, మధుమేహం, శ్వాసకోశ వ్యాధులు, గర్భధారణ సమస్యలు తలెత్తే ప్రమాదం పెరుగుతుంది. చిగుళ్ల సమస్యలు రక్తప్రసరణ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయి.



చిగుళ్లలో మార్పులు మొదటి దశలోనే గమనిస్తే, తగిన జాగ్రత్తలతో వాటిని నియంత్రించవచ్చు. బ్రష్ చేస్తే రక్తస్రవం, ఎరువు కణజాలం, దుర్వాసన వంటి లక్షణాలు కనిపిస్తే అవి తక్కువగా భావించకుండా వెంటనే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. గింగివిటిస్ దశలో చిగుళ్ల వ్యాధులు పూర్తిగా మానిపోవచ్చు. కానీ వాటిని నిర్లక్ష్యం చేస్తే ఎముకలు దెబ్బతినే స్థాయికి వెళతాయి. సహజ మూలికలు మిస్వాక్, వేప, దానిమ్మ ఎన్నో తరాలుగా నోటి ఆరోగ్యానికి ఉపయోగపడుతూ వస్తున్నాయి. మిస్వాక్ వావును తగ్గించడంలో, వేప హానికర సూక్ష్మజీవులను తగ్గించడం లో, దానిమ్మ వావు మరియు కణజాలాల పునరుద్ధరణలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి నేటి ఆధునిక పరిష్కారాలకు ప్రత్యామ్నాయంగా, విశ్వసనీయంగా నిలుస్తున్నాయి. దంతాలకు ఇచ్చే శ్రద్ధను చిగుళ్లకూ ఇచ్చే సమయం ఆసన్నమైంది. ప్రతి బలమైన చిరునవ్వు వెనుక బలమైన చిగుళ్లు ఉండాలి. సమస్యలు తలెత్తే దాకా వేచి చూడకుండా, రోజువారీ పరిశుభ్రత, సహజ మార్గాల్లో సం రక్షణ చేపట్టి ఆరోగ్యకరమైన నోటి వ్యవస్థను కలిగించాలి.

## ఈ నెల 31న శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమునకు నూతన పాలక మండలి ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వము ద్వారా ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. అట్టి ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి కమీషనరు, దేవాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు నూతన పాలక మండలి సభ్యుల యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమము మే 31 శనివారము ఉ.11.30 ని.లకు శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి సమక్షంలో, శ్రీయుత సహాయ కమీషనరు, దేవాదాయ శాఖ, రంగారెడ్డి జిల్లా వారి పర్యవేక్షణలో నిర్వహించుటకు నిర్ణయించడమైనదనీ ఆలయ ఈవో ఎన్ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వరంగల్ సభను విజయవంతం కోసం...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పద్మశ్రీఅవార్డు గ్రహీత పద్మశ్రీ మందకృాఎష్ణ మాదిగ గారికి శుభాభి వందనాలు తెలువుతూ. వరంగల్ జిల్లాలో విజయోత్సవ సభ సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయుట కొరకు. ముషీరాబాద్ నియోజవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం భారత్ సేవా సమాజ్ భరత్ నగర్ కమ్యూనిటీ హాల్ ముషీరాబాద్ డివిజన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గండి కృాఎష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించిన మహనీయుడు మాదిగల ఆత్మగౌరాణి చాటి చెప్పిన వాడు పద్మశ్రీ మందకృాఎష్ణ మాదిగ దక్కింది అన్నారు. 31 తేదీన వరంగల్ లో జరగబోవు జాతీయ సమావేశాన్ని నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోషన్ వినాయక రావు మాదిగ, డివిజన్ అధ్యక్షులు.; శ్రీకాంత్ మాదిగ,చిలక ఎల్లయ్య మాదిగ,. నర్సింగ్ రావు మాదిగ, ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ, అమ్మగూడెం దశరథ్ మాదిగ, మీసాల శంకర్ మాదిగ, పాపిడి రాజు మాదిగ,తదితరులు పాల్గొన్నారు,

## నాలా పూడికతీత పనులు వేగవంతం చేయండి

### కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాకాలాన్ని దృాఎష్టిలో పెట్టుకొని నాలా పూడికతీత పను లను వేగవంతం చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ సూచించారు. గురువారం ఆమె హనుమాన్ పేట్, జ్యోతినగర్ ప్రాంతాలలో చేపట్టిన నాలాల పూడికతీత పనులను సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నాలా పూడిక తీత పనులకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి 27 లక్షల రూపాయలు మంజూరు చేయించారని చెప్పారు. నాలాలో పేరుకు పోయిన వ్యర్థాలతో పాటు పూడికతీతను సకాలంలో తొలగించి వర్షపు నీరు సజావుగా వెళ్లడానికి అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు, మర్రి శీను, వాసుదేవరావు, హబీబ్ వర్క్ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుల సమస్యల పరిష్కారమే టి జి ఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ లక్ష్యం

- జూన్ 17న ఆర్టీసీ కార్మికుల చలో ఇందిరా పార్క్
- సమస్యల పరిష్కారం కోసం సామూహిక నిరాహార దీక్షలు
- ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
- ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్, కండక్టర్ల నియామాకాలను ఆపాలి
- టిజిఎస్ ఆర్‌టిసి స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి డా:సంజీవరెడ్డి భవన్ , ఐఎన్ టీయుసి ఆఫీస్ నారాయణ గూడలో వైస్ చైర్మన్ జి అబ్రహం అధ్యక్షతన రిప్రజెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. సమీక్ష కార్యక్రమంలో కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి,డి.గోపాల్,ఎస్.సాయిరెడ్డి అడిషినల్ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి కార్మిక సంఘాలను అనుమతించాలి,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి,అపాయింటెడ్ డేట్ ప్రకటించాలి, 2021 వేతన సవరణను అమలు చేయాలనే తదితర సమస్యల పరిష్కారానికి మే 6న మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన సమయంలో ముఖ్యమంత్రి తో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ అట్టి సమస్యలు ఇప్పటి వరకు పరిష్కరించలేదు. సమస్యలు పరిష్కారం చేయకుంటనే ఆర్టీసీ యాజమాన్యం మే 27 నాడు అన్ని డిపోల నుండి వెల్ ఫేర్ కమిటీ సభ్యులతో రాష్ట్ర వ్యాపిత సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఆర్టీసీ కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే చర్యగా ఉందని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ భావించింది. ఆర్టీసీలో ప్రయివేట్ మ్యాన్ ఫవర్ ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్దతిలో డ్రైవర్ల,కండక్టర్ల నియామాకాలు చేయడానికి ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారి చేయడాన్ని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఒక సంవత్సరం నుండి ఆర్టీసీలో 3038 పోస్టులకు కొత్త ఉద్యోగ నియామాలకు అనుమతిచ్చామని ఒక వైపు ప్రకటిస్తూ వస్తున్న ప్రభుత్వం దొడ్డి దారిన ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్దతిలో కండక్టర్ల, డ్రైవర్ల నియామాకాల పక్రియను నిలిపి వేయాలని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆర్టీసీలో డ్రైవర్ల, కండక్టర్ల నియామాకాలను ఆర్టీసీ అదికారులే చేసేవారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో నియామాకాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వార నియమించాలని నిర్ణయించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో వివిధ కారణాల వలన పని వత్తిడి వలన ఆర్టీసీ నియామాకాలను చేపట్టడం లో జాప్యం జరుగుచున్నందున ఖాలీగా ఉన్న అన్ని విభాగాలలో ఉద్యోగాలను గతంలో లాగ ఆర్టీసీ యాజమాన్యమే శాశ్వత ప్రాతిపాదికన నియమించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. పై సమస్యల పరిష్కారాని టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి గతంలో రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం సమస్యల పరిష్కారానికి జూన్ 17 న ఛలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని చేపట్టి సామూహిక నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జూన్ 17న రాష్ట్ర వ్యాపితంగా అన్ని డిపోల నుండి పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయ వంతం చేద్దామని ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి పిలుపు ఇచ్చారు.

# కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులకు కృత్రిమ మేథ-మెషిన్ లెర్నింగ్‌పై అవగాహన

## రెండు రోజుల అధ్యాపక వికాస కార్యశాల ఏర్పాటు అత్యాధునిక సాంకేతికతలపై శిక్షణ





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): కృాఎత్రిమ మేథ-మెషిన్ లెర్నింగ్ (ఏఐ-ఎంఎల్) వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు అన్ని రంగాలలో పాదుకొంటూ, తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన జాబితాలో చేరాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కోర్ ఇంజనీరింగ్ (ఏరోస్పేస్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్) అధ్యాపకులకు ఏఐ-ఎంఎల్ లను పరిచయం చేయడంతో పాటు, వాటిపై పూర్తి అవగాహన కల్పించే రెండు రోజుల అధ్యాపకు వికాస కార్యశాల గురువారం ప్రారంభమైంది. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి దీనిని అధికారికంగా ప్రారంభించి, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కోర్ ఇంజనీరింగ్ లో పరిశోధనతో పాటు దాని వినియోగాన్ని బాగా పెంపొందించేందుకు గాను ఏఐ-ఎంఎల్ పాత్రను సమగ్రంగా అర్థం చేసుకోవడం, పైథాన్ ప్రోగ్రామింగ్, ఫౌండేషన్ మెషిన్ లెర్నింగ్ లైబ్రరీల వినియోగాన్ని ప్రత్యక్షంగా చేసి చూపే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. అధ్యాపకుల లభ్యతకు అనుగుణంగా ఈ వర్క్ షాపును రెండు బ్యాచులలో నిర్వహిస్తున్నారు. తొలి బ్యాచ్ గురువార ప్రారంభం కాగా, రెండవ బ్యాచ్ జూన్ 26-27 తేదీలలో సెలవులలో ఉన్న అధ్యాపకులకు నిర్వహించనున్నారు. ,ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్, డాక్టర్ వి.శిరీష, డాక్టర్ చంద్రశేఖర్ సమన్వయం చేస్తున్నారు.తమ నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, ఏఐ-ఎంఎల్ సాంకేతికతలకు ఆచరణాత్మకంగా వినియోగించి చూడడానికి ఈ కార్యశాలలో అధ్యాపకులు చురుకుగా పాల్గొంటున్నారు. ఈ చొరవ, తన అధ్యాపకుల కోసం విద్యా నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాల పెంపుదలకు గీతం యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

# జిల్లా కార్యదర్శి ఉమా మహేష్‌ను ఘనంగా సత్కరించిన క్రాంతి కళాబృందం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః సిపిఐ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్‌ను క్రాంతి కళాబృందం సభ్యులు ఘనంగా సత్కరించారు. క్రాంతి కళాబృందం అధ్యక్షులు వి వెంకటాచారి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కార్యలయానికి సభ్యులతో కలిసి వెల్లి నూతనంగా నియమితులయిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్‌ను అభినందించారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యల సాధన కోసం కృషి చేయాలని ఈసందర్భంగా వి వెంకటాచారి సూచించారు. ఈకార్యక్రమంలో కళాబృందం సభ్యులు జంగిడి శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, రుద్రవెల్లి బబ్లు చారి, సీపీఐ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# తుర్లపాటికి సత్కారం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ రంగస్థల నటుడు,సినీనటుడు, దర్శకుడు తుర్లపాటి రాధాకృష్ణమూర్తికి ఎన్టీఆర్ రంగస్థల పురస్కారాన్నిప్రదానం చేసారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి,కిన్నెర రఘురాం ,ఓలేటి అతిథలుగా పాల్గొన్నారు.

# బాలాపూర్ సెక్షన్ ఆఫీస్ తనిఖీ చేసిన ఈడీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-8 బాలావూర్ సెక్షన్ ఆఫీస్, అలియాబాద్ రిజర్వాయర్ ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ తనిఖీల చేశారు. రికార్డులను పరిశీలించిన ఈడి వాటర్ సప్లై, సీవరేజ్ పనులు, రెవెన్యూ బిల్లింగ్, కలెక్షన్, ఎంసీసీ ఫిర్యాదుల పరిస్కారం తదితర అంశాలపై ఆరా తీశారు. కలుషితనీటి ఫిర్యాదుల పరిష్కారం, క్లోరిన్ శాతము తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సిజీఎం వినోద్ భార్గవ, జిఎంతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ లో గురువారం చేపట్టిన నాలా డీసిల్టింగ్ పను లను కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, ఏఈ మధురిమ, వర్క్ ఇన్స్పెక్టర్ నరేంద్ర తో కలిసి పరిశీలించారు. మౌలాలి డివిజన్ లోని మిగిలిన అన్ని కాలనీలో నాలా పూడికతీత పనులు చేపట్టాలని కార్పొరేటర్, ఏఈ ను కోరారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి లో చేపట్టిన నాలా పూడికతీత పనులను గురువారం కార్పొరేటర్ శ్రవణ్ జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, విజయ్ కుమార్,హనుమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన జైహింద్ ర్యాలీ, బాచుపల్లి రోడ్డులో సభకు మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ నాయకు లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమా ర్, కాంగ్రెస్ నాయ కులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, నయూమ్ ఖాన్ పాల్గొ న్నారు

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**


# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## పీఏసి చైర్మన్, ఎమ్ఎల్ఏ గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృాఎద్ధి పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృాఎషి చేస్తుందని పీఏసీ చైర్మన్ , శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు.గురువారం మియాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ, ఎఫ్.సి.ఐ కాలనీ, బాలాజీ నగర్, ఆదిత్య నగర్, నగర్, రాజు నగర్ కాలనీలలో రూ.85 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృాఎషి చేస్తున్నామని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన తన దృాఎష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎమ్ నారాయణ, డిజిఏమ్ అమీరుద్దీన్, మేనేజర్ సునీత మరియు నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు సంజీవని లాంటిది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ సంజీవని లాంటిదని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2 లక్షల రూపాయలను మంజూరు చేయించి గురువారం లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని హయత్ నగర్ డిపో మేనేజర్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు కలిసి విన్నవించారు. సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహా మాట్లాడుతూ గ్రామానికి ఉదయం ఎనిమిది గంటలకు చివరి బస్సు వస్తుందని అప్పటి నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాగా, హయత్ నగర్ డిపో వన్ లో మేనేజర్ లేకపోవడంతో ఇంచార్జి మేనేజర్ వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. డిపో టూ లో కూడా మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ దేవేందర్ రెడ్డి కి విన్నవించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి మాల్యాద్రి, గ్రామస్తులు భాగ్యలక్ష్మి, అనిత, అన్నపూర్ణ, రాణి, భార్గవి, బాలమ్మ, నశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

## టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, మధు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ప్రాంత వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ స్కాలర్‌షిప్‌ల కోసం జర్నలిస్టుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు ఆయన చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా రూ.2500/- రూ.1000/- చొప్పున నగదుతో పాటు నోట్ పుస్తకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 1 నుండి 15 వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. మరిన్ని వివరాలకు చంద్రశేఖర్ 9848822333, మధు 9963399533 కాల్ చేయాలని తెలియజేశారు.



## నాలా విస్తరణ పనులు

# త్వరగా పూర్తి చేయండి

### జిహెచ్ఎంసి అధికారులతో కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాలైన లక్ష్మీనగర్, సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ పలు ప్రాంతాల్లో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ కలిసి గురువారం సఫ్దార్‌నగర్‌లో జీహెచ్ఎంసి అధికారులు డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణా, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం లోపట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. వర్షాకాలం సందర్భంగా నాలా విస్తరణ పనులను అధికారుల సమన్వయంతో నాలా అభివృద్ధి పనులను చేపట్టాలని లేదంటే వర్షాకాలంలో నాలాల చుట్టుప్రక్కల నివసిస్తున్న ప్రజల ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి ఎంతో ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్‌తో పాటు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎసిపి కరుణాకర్, టిపిఎస్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఎఇ రంజిత్, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, షేక్ రఫీక్, సలీం, అస్లం, మల్లేష్, షఫి, మహ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

